batukammanews.com
TEL/2019/78873
బతుకమ్మ
27 నవంబర్ 2026
శుక్రవారం
తాజా వార్తల సద్దిమూట

బిజేపి కార్యాలయంలో సంవిధాన్ దివస్


2 లో

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ దివస్నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవంపురస్కరించుకుని గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో, 'సంవిధాన్ దివస్' వేడుకలు జిల్లా అధ్యక్షుడు కుల చారి దినేష్ ఆధ్వర్యంలోజరిగాయి.

– ఇందూర్, బతుకమ్మ

ఇద్దరు ఐపీఎస్‌లకు
రెండు వారాల సాధారణ జైలు శిక్ష..


2 లో



కోర్టు ధిక్కరణకేసులో రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు

సివిల్ వివాదల్లో పోలిసులు తలదూర్చవద్ధని జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించిన ఇద్దరు ఐపీఎస్ లకు హైకోర్టు రెండు వారాల సాధారణ జైలు శిక్ష తో పాటు ఒక్కొక్కరికిరెండు వేల చొప్పున జరిమానా విధించింది. ఈ మేరకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తికోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసిన ఇద్దరు ఐపిఎస్ అధికారులకు గురువారం జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. అప్పీల్ కు వీలుగా శిక్ష అమలు వారం పాటునిలిపివేస్తు సంచలన తీర్పు వెలువరించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని6 ఎకరాల భూమి విషయంలో ఓ వ్యాపారికి, ఒ వ్యక్తి మధ్య సివిల్ వివాదం నడుస్తోంది.నదరు భూమిపై పిటిషనర్ కు జిల్లా కోర్టులో మధ్యంతర ఇంజక్షన్ ఉత్తర్వులు ఉండటంతో,సివిల్ వివాదంలో పోలీసులు జోక్యం చేసుకోవద్ధంటు హైకోర్టు గతంలో స్పష్టమైన ఆదేశాలుఇచ్చింది. అయితే పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని పిటీషనర్ హైకోర్టులో కోర్టుఉత్తర్వుల ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.

– హైదరాబాద్, బతుకమ్మ



టీపీసీసీ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షా మార్చ్

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సంవిధాన్ రక్షా మార్చ్ -- రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్ కుమార్ తో కలిసి ర్యాలీలో పాల్గోన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ జీఆర్ అంబేద్కర్ విగ్రహం (లిబర్టీ) నుంచి నెక్లెస్ రోడ్‌లోని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ భారీ ప్రదర్శనలో రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా నేతలు ర్యాలీలో పాల్గొని రాజ్యాంగ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు.అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో డాక్టర్ జీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజ్యాంగం బతికితేనే ప్రజాస్వామ్యం బతుకుతుంది... ప్రజాస్వామ్యం బతికితేనే పేదోడికి న్యాయం జరుగుతుంది అని నినాధాలు చేశారు.

– హైదరాబాద్, బతుకమ్మ


2



5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్
2026 షూరు...

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్మీట్ 2026 ప్రారంభమయ్యాయి. నిజామాబాద్ వేదికగా జరుగుతున్న క్రీడలను నిజామాబాద్పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించారు. గురువారం జిల్లాలోని వివిధక్రీడా వేదిక ల వద్ద ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ , సైక్లింగ్ , అథ్లెటిక్స్ , ఆర్చరీ , వాటర్ స్పోర్ట్స్ తదితర క్రీడా పోటీలు ఉదయం నుంచిప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ క్రీడాకారులు ఈ క్రీడా పోటీల లోపాల్గొంటున్నారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ


2 లో

క్రీడలనుప్రారంభించిన పోలీస్ కమిషనర్

కన్నుల విందుగా
పుష్కరిణిపై శ్రీవారి డోలసేవ..

- సకల దేవతలకు ఉద్వాసన పలికిన అర్చకులు
- ముగిసిన స్వామి వారి బ్రహ్మోత్సవాలు.

మండలంలోని నింబచల క్షేత్రంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహుని కొనసాగిన శ్రీ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా

– భీమ్ గల్, బతుకమ్మ


2 లో

బిజేపి కార్యాలయంలో సంవిధాన్ దివస్

ఈ వేడుకల కు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్బన్ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ లు పాల్గొని డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ పోటోకు పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణం విశేషాలు ఎంపి అరవింద్ చదివి వినిపించారు.ప్రపంచంలో భారత రాజ్యాంగం ను మించిన రాజ్యంగం లేదన్నారు. అందుకే 1975 నాటిఎమర్జెన్సీ ని తోందరగా ముగించాల్సివచ్చిం దన్నారు. చాలమంది రాజ్యాంగం బుక్ లను పట్టుకుని తిరుగుతున్నారు కానీ అందులోప్రధాన అంశాల గురించి తెలియదన్నారు. రాజ్యాంగం చదవడం, అర్థం చేసుకోవడం సులభం అని హక్కులు,ఆదేశిక సూత్రాల గురించి తెలిస్తే చాలు అన్నారు. 2008 నవంబర్ 26న ముంబాయిలోతీవ్రవాద దాడి లో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు గోంగిడి ప్రవంతి



రెడ్డి, పోతన్ కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు,కార్పొరేట ర్ లు, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు ఐపీఎస్‌లకు రెండు వారాల సాధారణ జైలు శిక్ష

ఈ పిటిషన్ పై ఇరు పక్షాల వాదనలు విన్ననాయ స్థానం.. హోంశాఖ ముఖ్య కార్యదర్శి కోర్టు ధిక్కారానికి పాల్పడలేదని వారిపైచర్యలు రద్దు చేశారు. కానీ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసిన ఒకఅధికారి, డిసీపీ స్థాయి అధికారులను దోషులుగా నిర్ధారించి ఇద్దరికీ రెండు వారాలసాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించారు.
జరిమానాచెల్లించని పక్షంలో మరో వారం రోజులు కారాగార వాసం అనుభవించాలని తీర్పు చెప్పారు.అయితే ఈ తీర్పు ను డివిజన్ బెంచ్ లో అప్పీల్ కు వీలుగా జైలు శిక్ష అమలు ను వారం రోజులపాటు తాత్కలికంగా నిలిపివేస్తు ఉత్తర్వులుఇవ్వడం కోసమెరుపు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన యువజన సంఘం నాయకులు



ఇందల్వాయి, బతుకమ్మ:భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఇందల్వాయి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఇందల్వాయి మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిష్టయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పాశం నర్సింలు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించగా, వివిధ గ్రామాలకు చెందిన దళితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు అందించారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీత దిలీప్ కుమార్, కార్యదర్శి సుధాకర్, తిరుమనపల్లి సర్పంచ్ కిషన్, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి తుమ్మల నరేష్, గంగారాం, తోగారి నర్సయ్య, తోట చిన్న రాజన్న, తుమ్మల సత్యం,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్2026 షూరు...



క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటూ , క్రీడాస్ఫూర్తి , పట్టుదల , క్రమశిక్షణతో పోటీల లో ఉత్సాహంగా పాల్గొంటున్నారుఅని సిపి తెలిపారు. ఉదయం క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం గేమ్స్ప్రారంభమయ్యాయి. పోలీస్ శాఖలో విధి నిర్వహణతో పాటు శారీరక దృఢత్వం , మానసిక ఉల్లాసం , క్రమశిక్షణ ,పరస్పరస్నేహ భావాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని సి పి సాయి చైతన్య పేర్కొన్నారు. నిజామాబాద్జిల్లాలో ఈ ప్రతిష్టాత్మక క్రీడా వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్అధికారులు , సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తున్నారు.





కన్నుల విందుగా పుష్కరిణిపై శ్రీవారి డోలసేవ..

గురువారం కొండపైన గల పుష్కరిణి పై స్వామివారి డోలసేవ కార్యక్రమంను అర్చకులు కన్నుల విందుగా నిర్వహించారు. ఉత్సవాలలో చివరి రోజైన డోలోత్సవంన ఉత్సవ ప్రారంభం లో ఆహ్వానితులైన సకల దేవతలకు మంత్రోచ్చరణతో అర్చకులు ఉద్వాసన పలికారు . బలిప్రధానం చేసి, ధ్వజ అవరోహణం గావించారు.





ఎస్.ఐ.ఆర్ అమలులో నిజామాబాద్ జిల్లా పనితీరు భేష్

. . .అభినందించిన తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్

. . . ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓ లతో సమీక్ష....క్షేత్రస్థాయి పరిశీలన







నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ అమలులో నిజామాబాద్ జిల్లా పనితీరు భేషుగ్గా ఉందని తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ కితాబిచ్చారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న కలెక్టర్ పర్యవేక్షణలో బీ.ఎల్.ఓలు మొదలుకుని ఈ.ఆర్.ఓల స్థాయి వరకు ఎంతో పకడ్బందీగా, పారదర్శకంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను నిర్వహించారని ప్రత్యేకంగా అభినందిం చారు.జిల్లాలో నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై గురువారం అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్. ఓలు, అదనపు ఏ.ఈ.ఆర్.ఓలతో సమీక్ష జరిపారు. ఈ ప్రక్రియ అమలు తీరు గురించి కలెక్టర్ ఇలా త్రిపాఠి అడిషనల్ సీఈఓ దృష్టికి తెచ్చారు. ఒక్కో నియోజకవర్గం వారీగా ఈ.ఆర్.ఓలకు ఆయన వివరాలు అడిగి తెలుసుకుంటూ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ఏ.ఎస్.డీ.డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డిలీటెడ్) జాబితా రూపకల్పనలో పాటించిన మార్గదర్శకాలు, అనుసరిం చిన పద్ధతుల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ షెడ్యుల్ కు అనుగుణంగా పక్కాగా ఈ ప్రక్రియను నిర్వహించారని అన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం మరికొంత గడువును పొడిగించిన దృష్ట్యా, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఏ.ఎస్.డీ.డీ జాబితాను మరింత క్షుణ్ణంగా పరిశీలించుకోవా లని అదనపు ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. బీ.ఎల్.ఓలు క్షేత్రస్థాయికి వెళ్లి ఏ.ఎస్.డీ.డీ జాబితాలో ఉన్న ఒక్కో ఓటరు వారీగా పునఃపరిశీలన జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా పొరపాటు జరిగినట్లు గుర్తిస్తే, తక్షణమే దానిని సరి చేసుకునేందుకు ప్రస్తుతం అవకాశం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు సైతం ఓటరు జాబితా నుండి తొలగించబడకూ డదని, అదే సమయంలో అనర్హులైన వారి పేర్లు జాబితాలో ఉండరాదని స్పష్టం చేశారు. ఓటరు తుది జాబితా ప్రకటన తరువాత జాబితాలో తమ పేరు లేదని అర్హులైన వారి నుండి ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం ఉండకూడదని అన్నారు. ప్రధానంగా అబ్సెంట్, షిఫ్ టెడ్ కేసుల విషయంలో నిశిత పరిశీలన జరపాలని హితవు పలికారు. ఏ.ఎస్.డీ.డీ జాబితా రూపకల్పన సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో క్రియాశీలకమని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ ఏ.ఎస్.డీ.డీ జాబితాలో బీ.ఎల్.ఏ ల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. ఒక వ్యక్తికి ఒకే చోట ఒక్కటే ఓటు ఉండాలన్న లక్ష్యంతోనే ఎన్నికల సంఘం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను చేపట్టిందని ఏ సందర్భంగా స్పష్టం చేశారు. ఒకటి కంటే ఎక్కువగా ఓట్లు కలిగి ఉండడం నేరంగా పరిగణించబడుతుందని, అలాంటి వారు శిక్షార్హులు అవుతారని అన్నారు. ఏ విషయాన్ని ఎన్నికల సంఘం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించిన ఫలితంగా రాష్ట్రంలో డబుల్ ఓట్లు పెద్ద సంఖ్యలో తొలగించబడ్డాయని తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాలో కూడా ఏ.ఎస్.డీ.డీ జాబితాలో 2.11 లక్షల ఓట్లు తొలగింపునకు గురయ్యాయని అన్నారు. అయితే వీరిలో ఇంకనూ ఎవరైనా అర్హులు ఉన్నారా అన్నది నిర్ణీత గడువు లోపు మరోమారు క్షుణ్ణంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, బోధన్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, రవీందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏ.ఈ.ఆర్.ఓలు, అదనపు ఏ.ఈ.ఆర్.ఓ లు పాల్గొన్నారు.

. . . క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్ ల సందర్శన

ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై సమీక్షకు హాజరైన తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ అధికారులతో సమీక్ష జరిపిన అనంతరం, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్ లను సందర్శించారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు, వినాయక్ నగర్ లోని ప్రశాంతి టవర్స్ పోలింగ్ బూత్ ల వద్ద బీ.ఎల్.ఓలను కలిసి ఎస్.ఐ.ఆర్ అమలు తీరు, ఏ.ఎస్.డీ.డీ జాబితా రూపకల్పన తీరును పరిశీలించారు. పై బూత్ ల పరిధిలోని పలువురు ఓటర్లను పలుకరించి, బీ.ఎల్.ఓలు ఇళ్లను సందర్శించారా? ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 77వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కార్యదర్శి రంజిత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఫిరోజ్, నిజామాబాద్ జిల్లా నాయకుడు కిషోర్, నగేష్, రాంచరణ్,సన్ని,నిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో 77వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురామ్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. రాజ్యాంగ హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, నేడు కేంద్రంలో వున్నా బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశంలోని యువత ముందుండి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సుభోద్, జిల్లా

ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన రాజ్యాంగం మనది

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



ముఖ్యమైన ముందడుగు అన్నారు. అంబేద్కర్ జీవితంతో అనుబంధం ఉన్న ఐదు ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేయడం ద్వారా ఆయన వారసత్వానికి ప్రధాని మోదీ గౌరవం కల్పించారని పేర్కొన్నారు. రాజ్యాంగం దేశానికి దిక్సూచి ప్రజాస్వామ్యం దేశానికి ప్రాణవాయువని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సమానత్వం సామాజిక న్యాయం కలిగిన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన రాజ్యాంగం భారతదేశానిది అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. భారతీయ సంవిధాన్ ప్రచార దళ్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పులాంగ్ చౌరస్తాలో ప్రచార రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకోవడమే కాకుండా.. ప్రతి పౌరుడికి అందించడం ముఖ్యమన్నారు. 2015లో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవ అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం

సిపిఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్



ఇందూర్, బతుకమ్మ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలు నివసిస్తూ నేడు పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠిస్తూ, బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలు, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఎండగట్టాలని రాజ్యాంగాన్ని రక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.రాజ్యాంగంలో పొందుపరుచుకున్న విధంగా పాలకుల హామీలు ఉండాలే కానీ అధికారం కోసం అసాధ్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన వాగ్దానాలు మర్చిపోతున్నారని అన్నారు దేశంలో రోజు,రోజుకూ పెరిగిపోతున్న నిరుద్యోగం, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంజర్. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అడ్డికే.రాజేశ్వర్, బి రఘురాం, అలి ఇమ్రాన్, ఫిరోజ్, సురేష్, శుభోద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఉపాధి కల్పనాధికారిణి డా. వేల్పుల విజేత



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పేట్టుకొని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయాలు పనిచేస్తున్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి డా. వేల్పుల విజేత అన్నారు. గురువారం నిజామాబాద్ శివాజీ నగర్ లో గల జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జిల్లా ఉపాధి కల్పనాధికారి వేల్పుల విజేత వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో వరుణ్ మోటార్స్ వారు రిసెప్షన్ షిప్స్ మేనేజర్ పోస్టు కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో (160) మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలో పాల్గొనగా (62) మంది ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారిని వేల్పుల విజేత మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ నెలకు రెండు జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. స్థానిక యువత ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి మార్గంలో స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ కంపెనీ ప్రతినిధులు శివ కుమార్, ఆతిక్, జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం సిబ్బంది అనిత్ గౌడ్ , స్వాతి, సాయినాథ్, సత్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎలక్ట్రిసిటీ ఏడిఈ



గద్వాల, బతుకమ్మ :గద్వాల జిల్లా కేంద్రం లో కృష్ణా రోడ్డులోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏసీబీ ట్రాప్ జరుగడం అధికార వర్గాల్లో కలకలం రేపింది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కారు.గద్వాల పట్టణంలోని కృష్ణా రోడ్డులో ఉన్న అడిషనల్ డివిజనల్ ఇంజనీరింగ్ (ఏ డి ఈ)కార్యాలయంలో పనిచేస్తున్న రమేష్ బాబు రూ.60 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఒక కాంట్రాక్టర్ కు సంబందించిన రూ. 12 లక్షల బిల్ క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్ చేసారు. బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించగా గురువారం రూ. 60 వేల లంచం తీసుకొని కార్ డాష్ బోర్డు లో పెట్టుకోగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఏ డి ఈ రమేష్ ని అరెస్ట్ చేసి ఏసీబీ కోర్ట్ లో హాజరు పరుచగా రిమాండ్ విధించారు.

భారత రాజ్యాంగంపై కాషాయపు కుట్రలను తిప్పికొడదాం

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భారత రాజ్యాంగ 77వ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలాంగ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్, సాయి బసవ, మారుతి, చంద్రకాంత్, సాయిలు, షాదుల్ ఖాన్, రిజ్వాన్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ సవిధాన్ బచావో, భారత్ బచావో అనే మరో స్వాతంత్రపు ఉద్యమానికి సిద్ధం కావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు, భారత రాజ్యాంగంలోకి కాషాయ మూకలు చొరబడి మనువాదపు సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని అన్నారు అందులో భాగంగానే భారత రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును కూడా హరించి వేసే చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు, భారత రాజ్యాంగం కాపాడుకునేందుకు ఉద్యమం తప్పదని అన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



ఇందూర్, బతుకమ్మ : భారత రాజ్యాంగ ముసాయిదా పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఈరోజు పూలాంగ్ అంబేద్కర్ చౌరస్తా లో దళిత కళ్యాణ్ సమితి జిల్లా శాఖ వర్ని రోడ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలతో నివాళులర్పించారు. అనంతరం పంచరంగుల పతాకాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తో పాటు సోషల్ వర్కర్ బంగారు సాయిలు, దళిత కళ్యాణ్ సమితి వర్ని రోడ్డు గౌరవ అధ్యక్షులు దండు చంద్రశేఖర్, మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైనిగంగారంతో కలిసి ఆవిష్కరించారుభారత రాజ్యాంగం వర్ధిల్లాలి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత కళ్యాణ్ సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దౌలత్,చక్రి,రామచందర్ గైక్వాడ్, కార్యవర్గ సభ్యులు రాజు, మనోహర్, భీమరావు, అశోక్,కండక్టర్ గంగాధర్, కే అజయ్, డోండిబాతురి, బాబురావు, కాంలే తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోతలింగయ్య స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని కందూర్ గల్లీలో పోత లింగయ్య స్వామి ఆలయంలో గురువారం పోతలింగయ్య స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. వేద పండితులచే గణపతి పూజ, రక్షాబంధన్, గోపూజ, యంత్ర ప్రతిష్ట, అఖండ దీపస్థాపనం, మహా పూర్ణాహుతి, యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి





సిఐటియు డిమాండ్.

ఇందూర్, బతుకమ్మ : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్టు కార్యకర్తల విస్తృత సమావేశం గురువారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన పరిధిలో నడిచే స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారంలో పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ,స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించ కుండా, కనీస వేతనాలు అమలు జరపకుండా కార్మిక చట్టాలను వర్తింపచేయకుండా తక్కువ వేతనాలతో పని చేయించుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఎన్నికలకు ముందు కనీస వేతనాలు అమలు జరుపుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ప్పటికీ అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు జరపటం లేదని, అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఉద్యమాలను నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ కార్మిక ,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా డిసెంబర్ 1, 2, 3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున లక్షలాదిమంది కార్మికులు పాల్గొంటున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు .చలో ఢిల్లీకి వెళ్లిన కార్మికుల సమస్యలను పరిష్కరించని యేడల నిర్బంధాన్ని ప్రయోగిస్తే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. జిల్లాలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, అదనపు పనులను అప్పగించకుండా ఐసిడిఎస్ విధులను మాత్రమే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ,ఆన్లైన్ రిపోర్టులను రద్దు చేయాలని ,ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు నాయకులు, పి. స్వర్ణ, వాణి, సూర్యకళ ,సందీప, శారద, సరిత, రాజ్యలక్ష్మి ,సునీత, లలిత, తదితరులతోపాటు పెద్ద ఎత్తున అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్ ఎస్ ఆర్ డిస్కవరీ స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: నగరంలోని మాధవనగర్లోని ఎస్ ఎస్ ఆర్ డిస్కవరీ స్కూల్లో భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణలో 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన చారిత్రాత్మక దినోత్సవాన్నిపురస్కరించుకుని ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా న్యాయవాది డాక్టర్ జైపాల్ హాజరై విద్యార్థులనుఉద్దేశించి మాట్లాడుతూ...భారత రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మౌలిక విలువలు ప్రాముఖ్యతను వివరించారు. ప్రతివిద్యార్థి రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనిసూచించారు. ప్రాథమిక హక్కులు, విధులు గురించి తెలిసిన మానవ జీవితం కోసం





రాజ్యాంగంచేసిన కృషి తెలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు 26 నవంబర్1949 అనే తేదీని ప్రతిబింబించేలా అద్భుతమైన మానవ ఆకృతిని ప్రదర్శించారు. ఇది భారతరాజ్యాంగ ఆమోద దినాన్ని స్మరించుకునేలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరంవిద్యార్థులందరూ భారత రాజ్యాంగ పీఠిక సామూహికంగా పఠించి, రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఆర్విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మారయ్య గౌడ్ మాట్లాడుతూ...భారత ప్రజాస్వామ్యవ్యవస్థకు రాజ్యాంగం పునాది అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలనుగౌరవిస్తూ, తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి నప్పుడే దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతం సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ హరిత గౌడ్, డైరెక్టర్ హర్షిత్ గౌడ్, ప్రిన్సిపాల్ భాస్కర్మెరిగే, ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగమే ప్రజలకు ప్రాణపదం కావాలి

.. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు

నిజామాబాద్ లీగల్,బతుకమ్మ :భారత ప్రజలు తమకోసం తాము రచించుకున్న మహోన్నత గ్రంధమే "భారత రాజ్యాంగం "అని నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు తెలిపారు.జిల్లాకోర్టు సముదాయంలోని బార్ సమావేశపు హల్ లో గురువారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో అంబేద్కర్ చిత్రపటానికి సీనియర్ న్యాయవాదులు చంద్రశేఖర్ గౌడ్,జగదీశ్వర్ రావు,బోదుకంఅశోక్,దేవదాసు చండక్,మద్దేపల్లి శంకర్,చిన్యా నాయక్ లతో కలిసి పూలమాల వేసిన అనంతరం ప్రసంగించారు. దేశాన్ని బ్రిటిష్ వలస పాలకులు పాలించిన అనంతరం 1947సంవత్సరం ఆఘస్టు 15న స్వాతంత్రం వచ్చిన తరువాత భారత రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసుకుని రాజ్యాంగ రచనకు శ్రీకారం చుట్టుకున్న చారిత్రాత్మక సమయాన్ని ఆయన తెలిపారు.రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ను ఆమోదించిన తరువాత 1950జనవరి 26 నుండి అమలులోకి తీసునికి రావడం జరిగిందని ఆయన వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత సర్కార్ ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్నదని ఆవుల అన్నారు.



సీనియర్ న్యాయవాదులు చంద్రశేఖర్ గౌడ్,జగదీశ్వర్ రావు,అశోక్ లు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగ పరమైన హక్కులు లభించిన రోజే రాజ్యాంగ దినోత్సవం అన్నారు. భారత దేశ పాలకులను ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకునే ఎన్నికల విధానమనే హక్కులు సిద్ధించిన రోజుని వారు తెలిపారు. కార్యక్రమంలో బార్ సంయుక్త కార్యదర్శి ఝాన్సిరాణి,కోశాధికారి మధుసూదన్ గౌడ్,లైబ్రరీ కార్యదర్శి పుణ్యరాజ్,న్యాయవాదులు దోన్పాల్ సురేష్,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్స్ తో వ్యక్తి మృతి..



రుద్రూర్(వర్ని), బతుకమ్మ న్యూస్ : వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్య నారాయణపురం శివారులో గురువారం మధ్యాహ్నం కోటగిరికి చెందిన గుడిసె లక్ష్మణ్ (58) ఫిట్స్ వచ్చి మృతి చెందినట్లు వర్ని ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. బాన్సువాడ మార్కెట్ నుంచి మేకలు తీసుకువస్తూ మార్గమధ్యంలో బహిర్భూమికి వెళ్లిన లక్ష్మణ్ కు ఫిట్స్ రావడంతో వ్యవసాయ పొలంలో పడి మృతి చెందినట్లు తెలిపారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం..





– మొక్కల నాటడం, స్వచ్ఛత ర్యాలీ, రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞలతో సాగిన సేవా కార్యక్రమాలు...

రుద్రూర్(వర్ని), బతుకమ్మ న్యూస్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధమైన జగిత్యాల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వర్ని మండలం నెహ్రూనగర్ గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం పలు సామాజిక సేవా, అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కె. సురేష్ బాబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగిత్యాల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. సురేష్, నెహ్రూనగర్ సర్పంచ్ ఎం. వద్మజ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల ఆవశ్యకతను వివరించారు. గ్రామ పరిశుభ్రత, పారిశుధ్యం వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ విలువలు, ఆశయాలను గౌరవిస్తూ వాటిని పరిరక్షిస్తామని విద్యార్థులు, అతిథులు, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. రత్నాకర్ (ఓఐఎన్ఏ), డాక్టర్ సౌజన్య, డాక్టర్ అర్చన, గ్రామ పెద్దలు శ్రీనివాస్, సాయిబాబా, స్థానిక గ్రామ ప్రజలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్గదర్శకంగా నిలుస్తుంది..

– ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామ శివారులోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో గురువారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మన దేశ ప్రజలకు కల్పించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్గదర్శకంగా నిలుస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలు సక్రమంగా నడవడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా రాజ్యాంగంలోని అంశాలు ప్రతి పౌరుడి జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు రాజ్యాంగ విలువలను అర్థం చేసుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో





కళాశాల ప్రిన్సిపాల్ కులకర్ణి రాఘవేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రుద్రూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట అరుణ్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, సాయిబాబా, గోపాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బట్టపూర్ గ్రామాభివృద్ధి, గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్ డిఈకి సన్మానం

ఏర్గట్ల,బతుకమ్మ: బట్టపూర్ గ్రామాభివృద్ధి కమిటీ,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఆర్మూర్ లో ట్రాన్స్ఫార్మర్ డి,ఈ,ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలతో సన్మానం చేయడం జరిగింది.ఇట్టి సందర్భంలో బట్టాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలే శ్రీనివాస్ మాట్లాడుతూ మా భట్టాపూర్ గ్రామానికి శుక్రవారం అమ్మవారి ఆలయం మరియు మా యొక్క గ్రామా (స్మశానం) వైకుంఠధామం వరకు విద్యుత్తు సరఫరా అవసరం ఉన్న విషయాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మంజూరు జీవో ఇప్పించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్, కు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ ట్రాన్స్ఫార్మర్ డి,ఈ,మరియు విద్యుత్తు శాఖ అధికారులకు బట్టాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ,గ్రామ ప్రజల తరపున భట్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలే శ్రీనివాస్ అన్నారు.ఆర్మూర్ ట్రాన్స్ఫార్మర్ డి,ఈ,మాట్లాడుతూ స్మశానం (వైకుంఠధామం) పనులు రెండు రోజులలో పనులు ప్రారంభం అవుతాయని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు తెలిపారు.భట్టాపూర్ గ్రామంలో శుక్రవారం అమ్మవారి ఆలయం వరకు సుమారు పది రోజులలో మెటీరియల్,(సామాను) రాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బట్టపూర్ గ్రామాభివృద్ధి



కమిటీ అధ్యక్షులు వంగ వేణు గౌడ్,కాటిపల్లి చిన్నారెడ్డి,ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలే శ్రీనివాస్ పాల్గొన్నారు.

38 వ డివిజన్లో చేయూత పింఛన్ల పంపిణీ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 38 వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు కమిషన్ సభ్యులు గడు గు గంగాధర్ హాజరై పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఆసరా గా ఉంటుందన్నారు. గడచిన మూడేళ్లలో లక్షలాది మందికి నూతన పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్పొరేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ లో కొత్తగా 60 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది మిగిలిన వారికి కూడా త్వరలోనే వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. వార్డు ఆఫీసర్



ప్రశాంత్,నాయకులు సుభాష్ జాదవ్, దిగంబర్,వాజిద్,సరూ బాయి పాల్గొన్నారు



ఉచితంగా కంటి అద్దాల పంపిణీ



ఏర్గట్ల,బతుకమ్మ: జడ్పీ హె చ్.ఎస్ తడపాకల్ పాఠశా లలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో కంటి వైద్య అధికారి గురురాజ్ పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు .విద్యార్థుల కంటి చూపును పరీక్షించి, అవసరమైన సూ చనలు అందిం చారు. పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులకు కళ్లద్దాలు అవసరమని గుర్తించి వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజే యడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులుఎం.ఏ జావీద్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్లు టీవీలను ఎక్కువ సమయం చూడకుండా పరిమితంగా వినియోగించాలని,కళ్ల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొని కంటి వైద్య శిబిరం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం...



భిక్కనూరు ,బతుకమ్మ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని సిద్ధ రామేశ్వర నగర్ గ్రామంలో గురువారం ఎంపీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జనగామ రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజంపేట రాజు, మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి అఖిల, వార్డు సభ్యులు, నాయకులు, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

భిక్కనూరు ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ...



బతుకమ్మ భిక్కనూరు : భిక్కనూరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, భిక్కనూరు, బస్వాపూర్ సబ్ సెంటర్ లను ఆర్మీ మాన్ హైదరాబాద్ టీం సభ్యులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీం లోని సభ్యులు డా.జీ ప్రశాంత్ కుమార్, వీ.భాస్కర్, డా.పవన్ రెడ్డి, డా.సర్వాణి ూఅఖ రిజిస్టర్, జుణణ రిజిస్టర్, హైరిస్క్ఝుంవం రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హై రిస్క్ గర్భిణీలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య సిబ్బందిని వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యేమిమా, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఎముశ్రీష్ణ ంబజూవతీజఅంశీతీ రాజమణి పాల్గొన్నారు



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించడం ట్రైనీ ఐఎఏస్‌లు



ఇందూర్, బతుకమ్మ:నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ విభాగాలను ట్రైనీ ఐఎఎస్ లు సందర్శించారు. గురువారంఆయా విభాగాల ద్వారా నిర్వహించబడుతున్న విధులు,పనితీరు ,అమలు చేస్తున్న కార్యక్రమాలను శిక్షణ అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దిలిప్ కుమార్,అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, కార్యదర్శి వివిధ శాఖల అధిపతులు పాల్గొని,ఆయా విభాగాలకు సంబంధించిన విధివిధానాలు,కార్యకలాపాలు ఇతర ముఖ్యమైన అంశాలను శిక్షణ అధికారులకు వివరించడం జరిగింది

46 భారీ వృక్షాలకు పునర్జన్మ

జాతీయ రహదారి విస్తరణలో చెట్లను నరకకుండా తరలింపు



కామారెడ్డి, బతుకమ్మ:కామారెడ్డి జిల్లా మీదుగా వెళ్లే 161వ జాతీయ రహదారి విస్తరణ సమయంలో చెట్లను నరికివేయకుండా అటవీశాఖ అధికారులు 'ట్రీ ట్రాన్స్‌లొకేషన్' ద్వారా వాటికి కొత్త జీవం పోశారు. మహా రాష్ట్రలోని అకోలాలో ప్రారంభమై తెలంగాణలోని సంగారెడ్డి వరకు 430 కిలో మీటర్ల దూరం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతు న్నాయి. నిజాంసాగర్, పిట్లం మండ లాల పరిధిలోని వేప, నల్లమద్ది, మర్రి తదితర 46 వృక్షాలను వేళ్లతో సహా తీసి నిజాంసాగర్ మండలం మంగ్లూర్ అటవీ ప్రాంతంలో నాటి సంరక్షిం చారు. ఒక్కో చెట్టు తరలింపు, సంరక్షణకు రూ.6 వేల నుంచి రూ.50 వేల వరకు (మొత్తం సుమారు రూ.10 లక్షలు) వెచ్చించి పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిచింది కామారెడ్డి అటవీ శాఖ.

రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కాపాడాలి...

- ప్రిన్సిపాల్ డా. సుధాకర్ గౌడ్



భిక్కనూరు బతుకమ్మ:రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కాపాడాలని భిక్కనూరు మండలం బేసిక్ లో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపాల్ డా. సుధాకర్ గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలోన రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 12వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి అత్యున్నత చట్టమని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం దాని ప్రధాన పునాదులని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతని సూచించారు. రాజ్యాంగ ఆశయాలు, స్ఫూర్తిని భావితరాలకు అందించాలని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి యువత చైతన్యవంతమైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. నారాయణ, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగవ్యతిరేక విధానాలను నిరసిస్తూ వుల్‌లాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. రాజ్యాంగం అమోదంపొందిన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంచేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ సిపిఐజాతీయ సమితి పిలుపు మేరకు భారత రాజ్యాంగపీఠిక ను సామూహికంగా పఠిస్తూ, బీజేపీ అనుసరిస్తున్నరాజ్యాంగ వ్యతిరేక విధానాలు ,ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు ఎండగట్టాలనిరాజ్యాంగాన్ని రక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగంలోపొందు పరుచుకున్న విధంగా పాలకుల హామీలు ఉండాలే కానీ అధికారం కోసం అసాధ్యమైన హామీలుఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన వాగ్దానాలు మర్చిపోతున్నారు అని అన్నారుదేశంలో రోజు,రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం, ఆకాశాన్నంటుతున్ననిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంజర.సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అడ్డికే.రాజేశ్వర్, బి



రఘురాం,ఆలి ఇమ్రాన్, ఫిరోజ్, సురేష్, శుభోద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహంలో ఇంజినీర్లు చురుకైన పాత్ర పోషించాలి



నిజామాబాద్, బతుకమ్మ:సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, పునరుత్పాదక ఇంధన రంగ అభివృద్ధిలో విద్యుత్ శాఖ ఇంజినీర్లు చురుకైన పాత్ర పోషించాలని టీజీఎన్పీడీసీఎల్ ఎస్ఇ రాజేశ్వర్ రావు అన్నారుగకేంద్ర ప్రభుత్వ నూతన , పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఇ) ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, సౌర విద్యుత్ వినియోగంపై సాంకేతిక అవగాహన పెంపొందించేందుకు టీజీఎన్పీడీసీఎల్ ఇంజినీర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పవర్ మేనేజ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ (ఆర్ఇసీ) ఆధ్వర్యంలో ఈ నెల 25, 26 న నిజామాబాద్‌లోని టీజీఎన్పీడీసీఎల్ గోల్డెన్ జూబ్లీ మీటింగ్ హాల్‌లో ఈ శిక్షణ కార్యక్రమం



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సర్కిల్ నుండి 20 మంది ఇంజినీర్లు, కామారెడ్డి సర్కిల్ నుండి 20 మంది ఇంజినీర్లు, మొత్తం 40 మంది విద్యుత్ శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ పి.వి. రాజేశ్వర్ రావు హాజరయ్యారు ఆర్ ఇసీ సంస్థకు చెందిన సూపర్‌వైజర్ అఖిలేశ్వర్ , ఫ్యాకల్టీ ఎన్. రామచందర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంజినీర్లకు సోలార్ రూఫ్‌టాప్ విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, సాంకేతిక అంశాలు, నెట్ మీటరింగ్ విధానం, సౌర విద్యుత్ ఉత్పత్తి వినియోగం, పీఎం సూర్య ఘర్ పథకం అమలు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న 40 మంది ఇంజినీర్లకు నిజామాబాద్ సర్కిల్



సూపరింటెండింగ్ ఇంజినీర్ పి.వి. రాజేశ్వర్ రావు, డివిజనల్ ఇంజినీర్ (టెక్నికల్) డి. వెంకట రమణ, ఆర్ ఇసీ ఫ్యాకల్టీ ఎన్. రామచందర్ చేతుల మీదుగా పాల్గొన్న ధృవీకరణ పత్రాలను అందజేశారు. సౌర విద్యుత్ వినియోగం ద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, వినియోగదారులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ ,పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ఈ శిక్షణ ద్వారా ఇంజినీర్లు సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలపై సమగ్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడంతో పాటు, క్షేత్రస్థాయిలో వినియోగదారులకు సరైన అవగాహన కల్పించి, పీఎం సూర్య ఘర్ పథకం అమలును మరింత వేగవంతం చేయడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు.ఖ

ప్రజలకు చట్టపరమైన హక్కులకు రక్షణచట్రం ఏర్పడిన రోజే "సంవిధాన్ దివాస్ "

-జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్

నిజామాబాద్, బతుకమ్మ :రాజ్యాంగం అమలుకు రాక పూర్వం హక్కులలేమితో కొట్టుమిట్టాడిన ప్రజలకు "భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత చట్టపరమైన రక్షణచట్రం ఏర్పడిందని నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్ తెలిపారు. నగరంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కాలేజీలో న్యాయసేవ సంస్థ నిర్వహించిన సంవిధాన్ దివాస్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.పౌరుల ప్రాథమిక హక్కులు మొదలుకొని అనేక సహజ హక్కులకు చట్టాలు భద్రతను కల్పిస్తున్నాయని ఆయన తెలిపారు.న్యాయసేవల చట్టం ప్రజల గొంతుకగా మారిపోయిందని అన్నారు. చట్టపరమైన న్యాయ సహాయం అందించడంలో న్యాయసేవ అధికార సంస్థలు ఎనలేని కృషిని కొనసాగిస్తున్నాయని సుబేధార్ విశ్లేషించారు. సీనియర్ న్యాయవాది మాణిక్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాణంలో బహుముఖ న్యాయ, రాజకీయ, ఆర్థిక, సామాజిక,మేధోసంపత్తి కలిగిన దేశ నాయకత్వం పాలుపంచుకుని భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిందని తెలిపారు.రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలను సమానస్తాయిలో ప్రజలకు కల్పించిందని ఆయన వివరించారు. విద్యార్థులు చట్టాలను గూర్చి తెలుసుకుని వాటికి అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు.విద్య అబ్యాసంతోనే గిరిగీసుకుని ఉండరాదనీ అప్పడప్పుడు చట్టాలను తెలుసుకుని వాటిని గౌరవించాలని చట్టాలను అతిక్రమిస్తే శిక్షర్హులేనని మాణిక్ రాజు ఉద్భోదించారు.న్యాయవాది ఆశ



నారాయణ మాట్లాడుతూ భారతవని భవిష్యత్ నిర్మాణానికి రాజ్యాంగం నిర్మాణం ద్వారా బలమైన పునాదులు భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు వేశారని అవి నేడు ప్రజలు సంక్షేమ ఫలాల రూపంలో అనుభవిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ స్వప్న, న్యాయసేవ సంస్థ సిబ్బంది కస్తూరి నాగేందర్, భరత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతి

ప్రియాంక మృతి పట్ల పలువురి సంతాపం

భీమ్‌గల్, బతుకమ్మ భీమ్‌గల్ మండలం పిప్రి (డిప్యూటేషన్) బాచన్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గంజి ప్రియాంక (27) చికిత్స పొందుతూ మృతి చెందాది . నిండు గర్భిణీ అయిన ప్రియాంకకు ఫిట్స్ రావడంతో కొంతకాలంగా హైద్రాబాద్ లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రియాంక మృతి పట్ల ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసే ఆమె అకాల మరణం విద్యా వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు మృతి చెందడం స్థానికంగా విషాదం నింపింది. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఉపాధ్యాయులు, పిప్రి, బాచన్ పల్లి సర్పంచులు అరిగేల జనార్దన్, వన్నెల బాలమణి, జనార్దన్ లు సంతాపం వ్యక్తం చేశారు.



ఏర్గట్ల స్కూల్ లో ఘనంగా జరుపుకున్న రాజ్యాంగ దినోత్సవం వేడుకలు





(వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల అందజేత)

ఏర్గట్ల,బతుకమ్మ:ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నరాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి తెలిపారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం,వక్తృత్వ పోటీలను నిర్వహించినట్లు వెల్లడించారు. రాజ్యాంగ దినోత్సవం విశిష్టతను తెలిపేలా విద్యార్థుల ఉపన్యాసాలు సాగాయని ప్రధానోపాధ్యాయులు కృష్ణ చారి తెలిపారు.ఇట్టి సందర్భంలో విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక చదివించినారు. ఇట్టి సందర్భంలో ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ,వైవిధ్యమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రాయడం సులభమైన వ్యవహారం కాదని ప్రధానో పాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యవస్థ సరిగ్గా లేకపోవ డం వల్ల అనేక దేశాలు సైనిక పాలనలోకి వెళ్లాయని అలాంటి పరిస్థితి భారతదేశానికి రాకపోవ డానికి కారణం పటిష్టమైన రాజ్యాం గమే అని వివరించారు. భారతదేశ ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం ఉందని,దీనివల్లే రాజ్యాంగం ఫరిడవిల్లుతోందని వెల్లడించారు.
అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీరుద్దీన్,ప్రసాద్, సమిత,జ్యోతి,గంగాధర్, ట్వింకిల్ కుమార్,రిషిక గంగాజల,లితిక,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బోర్లంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సంఘం సభ్యులు.



బాన్సువాడ బతుకమ్మ : బోర్లం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంఘం సభ్యులు, గ్రామ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షుడు మన్నె చిన్న సాయిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలందరికీ రక్షణ కవచం లాంటిదని అన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగం మన దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కమ్మరి నర్సింలు, సర్పంచ్ మన్నె రమేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ నరసింహులు, మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షుడు మన్నె చిన్న సాయిలు, మాజీ ఎంపీటీసీ ఎం. విట్టల్, బోర్లం గ్రామ బీసీ సంఘం నాయకులు మంద శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, మమ్మాయి కాశీరం, వడ్ల లక్ష్మణ్, మైనారిటీ నాయకుడు సయ్యద్ జలీల్, అంబేద్కర్ సంఘం సభ్యులు దొంతుల గంగారాం, మన్నె భూషణం, కల్లూరి రాజారాం, గుజ్జరి నాగరాజు, ఎర్రోళ్ల బాలు, బేగరి బలరాం, జోగోళ్ల రాములు, చిలుక కాశీరం, మన్నె గంగారాం, ఎర్రోళ్ల రాములు, మన్నె సాయిలు, తుక్కెన్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా మాక్ అసెంబ్లీ

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడమే లక్ష్యం.





బాన్సువాడ బతుకమ్మ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అశ్విని తెలిపారు.మాక్ అసెంబ్లీలో భాగంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నాయకులు తదితర పాత్రలను పోషిస్తూ అసెంబ్లీ సమావేశాల సన్నివేశాలను ఆదర్శవంతంగా ప్రదర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించడం, ప్రశ్నలు అడగడం, సమాధానాలు ఇవ్వడం వంటి అంశాలను విద్యార్థులు ఎంతో చక్కగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసనసభ పనితీరు, నాయకత్వ బాధ్యతలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వేదికపై ధైర్యంగా మాట్లాడటం, తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థుల్లో విద్యాపరమైన నైపుణ్యాలతో పాటు సామాజిక అవగాహన, నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ నైపుణ్యాలను పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో ఏజీఎం హఫీజ్, కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ అశ్విని, డీన్ సంజీవ్ కుమార్, సౌజన్య, ఆకీఫ్, శంకర్ నాయక్, ఫరీదా తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

తడి హిప్పర్గలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

బతుకమ్మ మద్నూర్:మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గ గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠికను (ప్రవేశిక) చదివించి, అందరితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు, విధులు మరియు ప్రజాస్వామ్య విలువల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం, ఎంపీడీవో ఆధ్వర్యంలో 'ఇందిరమ్మ జీవిత బీమా పథకం'పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

పాల్గొన్న ప్రముఖులు మరియు అధికారులు:

ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్తె, ఉప సర్పంచ్ అంజలి ప్రహ్లాద్ సూర్యవంశీ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్, జీపీఓ (ఖూూ) సాయిలు, వీఓఏ (ఖూూ) వాగ్మారే భీంరావు, ఎఫ్ఏ (ఖీూూ) గైక్వాడ్ అర్జున్ పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు వి. గంగారాం, కె. మోహన్, ఎస్. దత్తు, కె. రాజు, కె. మారుతి, జి. అవినాష్, ఎ. ఉత్తమ్, ఎస్. చందు, జి. సిద్ధు, ఎస్. భానుబాయి, యు. అంబికా, యు. లక్ష్మీబాయి, యు. నర్సబాయి,



ఆర్. జయశ్రీ, బి. సరస్వతి, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

అప్పుడు సర్పంచ్... ఇప్పుడు ఎఇ అరెస్ట్

15 వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం కేసులో పంచాయతీ రాజ్ ఎఇ అరెస్ట్

కరీం నగర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలిసులు



కామారెడ్డి, బతుకమ్మ:కామారెడ్డి జిల్లాలో 15 వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం సర్పంచ్ ను కట కటాలోకి పంపిన విషయం మరువకముందే. ఇదే కేసులో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ను కామారెడ్డ పోలిసులు కరీం నగర్ లో అరెస్ట్ చేసిన ఘటన గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరిధ్ పేట్ గ్రామంలో సర్పంచ్ నర్సింహారెడ్డి అవినీతిపై గ్రామ ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు అందోళనకు దిగిన విషయం తెలిసిందే. దాదాపు రూ.4.5 లక్షల 15 వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం జరిగాయని పాలక పక్షం సర్పంచ్ పై తిరుగుబాటు చేసి అందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ విచారణకు అదేశించారు. గ్రామ పంచాయతీకి కేటాయించిన 15 వ ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టిన విషయం వాస్తవమేనని తెలడంతో పోలిసులు కేసు నమోదు చేసి సర్పంచ్ నర్సింహారెడ్డిని అరెస్ట్ చేసి కామారెడ్డి జైలుకు తరలించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగంలో సర్పంచ్ కు సహకరించిన పంచాయతీ రాజ్ ఎఇ వెంకటేష్ పరారీలో ఉన్నారు. పోలిసులు అప్పటి నుంచి గాలింపు చర్యలు చెపట్టారు. తాజాగా పోలిసులు కరీం నగర్ లో ఎఇ వెంకటేష్ ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో ఎఇని జైలుకు తరలించారు. కామారెడ్డి జిల్లాలో ఓక్క గ్రామ పంచాయతీలో అవినీతి కారణంగా సర్పంచ్ అరెస్ట్ కాగా అదే కేసులో పంచాయతీ రాజ్ ఎఇ అరెస్ట్ కలకలం రేపింది. వరుస అరెస్ట్ ల పర్వం జిల్లాలో హట్ టాపిక్ గా మారింది.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



భీమ్ గల్, బతుకమ్మ :మండలంలోని గోనుగొప్పుల గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చేపూరి చరణ్ గౌడ్ డాక్టర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగం భారతదేశ ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు . ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం కల్పించిన మహోన్నత గ్రంథమే మన భారత రాజ్యాంగమన్నారు రాజ్యాంగం. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఈ సందర్భంగా స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, హక్కులతో పాటు బాధ్యతలను మనమందరం పాటిద్దామన్నారు.మన దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు రిపుల్స్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



బిచ్కుంద.,బతుకమ్మ: నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా గురువారం జరిగిన ఎస్.జి.ఎఫ్. (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఉమ్మడి నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల అండర్-17 నెట్‌బాల్ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీల్లో బిచ్కుంద రిపుల్స్ లెర్నింగ్ క్యాంపస్ విద్యార్థిని ఏ. శాలిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 28న ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా విద్యార్థిని ఏ. శాలినిని, కోచ్ బస్వరాజ్ అప్పాను పాఠశాల చైర్మన్ అనిల్ కుమార్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ రాజ బాబు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

మత్తులో డ్రైవింగ్.. కటకటాల్లోకి ల్యాండింగ్

మూడోసారి డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన వ్యక్తికి నెల రోజుల జైలు శిక్ష

మరో ఆరుగురికి ఒకరోజు సామాజిక సేవ చేయాలని న్యాయస్థానం ఆదేశం.

84 మందికి కలిపి రూ.1,66,100 జరిమానా విధింపు.

తాగి వాహనం నడిపితే జరిమానాలతో పాటు.. జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే.

మత్తు వద్దు – సురక్షిత ప్రయాణమే ముద్దు

జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

మద్నూర్, బతుకమ్మ :కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజల విలువైన ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లావ్యాప్తంగా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 84 మందిని పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు మొత్తం రూ. 1,66,100 జరిమానా విధించింది. అదేవిధంగా ఆరుగురికి ఒకరోజు సామాజిక సేవ చేయాలని ఆదేశించింది.

మారని తీరు.. మూడోసారి పట్టుబడి నెల రోజుల జైలు శిక్ష: గతంలో రెండుసార్లు మద్యం సేవించి వాహనం నడిపినందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనప్పటికీ, తన ప్రవర్తనలో మార్పు రాకుండా మూడోసారి కూడా అదే తప్పుకు పాల్పడుతూ పట్టుబడిన వ్యక్తికి కోర్టు నెల రోజుల జైలు శిక్ష విధించింది. పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన పరిణామాలు తప్పవని ఈ తీర్పు స్పష్టం చేస్తోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు మాట్లాడుతూ..

మద్యం మత్తులో వాహనం నడపడం డ్రైవర్ ప్రాణాలకే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలకు కూడా పెను ముప్పుగా మారుతుంది. క్షణిక ఆనందం కోసం చేసే చిన్న నిర్లక్ష్యం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతుంది. ఇంటి వద్ద తమ రాక కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టకండి. తాగి వాహనం నడిపితే కేవలం జరిమానాలతోనే సరిపోదు.. కఠినమైన జైలు శిక్షలు కూడా తప్పవు. మీరు మీ ఇంటికి క్షేమంగా చేరతారో.. లేక జైలుకు వెళ్తారో మీరే నిర్ణయించుకోండి. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. మద్యం సేవించినప్పుడు స్టీరింగ్ పట్టకుండా, సురక్షితంగా ఇంటికి చేరేందుకు ప్రత్యామ్నాయ ప్రయాణ మార్గాలను ఎంచుకోవాలి అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.



ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన యువజన సంఘం నాయకులు



ఇందల్వాయి, బతుకమ్మ:భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పాశం నర్సింలు, సర్పంచ్ లోకాని గంగామణి, గంగారాం ఆధ్వర్యంలో గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు అందించారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తుమ్మల నరేష్, గంగారాం, తోగారి నర్సయ్య, తోట చిన్న రాజన్న, తుమ్మల సత్యం, కమ్మరి నడుపు పెద్ద గంగారం, ఇర్ల సాయందర్, బైరి రవి,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాబాసాహెబ్‌కు ఘన నివాళి



భీమ్ గల్, బతుకమ్మ :మండలంలోని మెండోరాలో గ్రామ సర్పంచ్ కుంట లక్ష్మి రమేష్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెండోరా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు బాబాసాహెబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొంటున్న ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని గ్రామంలో ప్రారంభించారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో పల్లె శేఖర్, చాకలి గంగాధర్, వార్డ్ సభ్యులు డాక్టర్. సంతోష్, బాలరాజ్, భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



పురుషుల ఫిట్‌నెస్ అంటే కేవలం కండరాలను పెంచుకోవడమే కాదు, ఇవి కూడా..!

వెబ్ డెస్క్, బతుకమ్మ:పురుషుల ఫిట్‌నెస్ లక్ష్యాలు ప్రస్తుతం కేవలం కండరాలను పెంచుకోవడం, సిక్స్ ప్యాక్ సాధించడం నుంచి మొత్తం ఆరోగ్యం, శారీరక బలం, శరీర సామర్థ్యాన్ని పెంచుకోవడం వైపు మారుతున్నాయి. సోషల్ మీడియా, ఫిట్‌నెస్ ప్రభావశీలుల కారణంగా కండలు తిరిగిన శరీరమే ఆరోగ్యానికి గుర్తుగా భావించే ధోరణి ఉన్నప్పటికీ, ఇప్పుడు చాలామంది పురుషులు రోజువారీ పనులను సులభంగా చేయగలిగే శక్తి, ఓర్పు, చురుకుదనానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. కేవలం అందంగా కనిపించడమే కాకుండా, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించడమే అసలైన ఫిట్‌నెస్ లక్ష్యంగా మారుతోంది.

అందరికీ ఒకే ఆకృతి సాధ్యం కాదు..

ప్రతి పురుషుడికి ఒకే రకమైన శరీరాకృతి ఆదర్శం కాదు. కొందరు సన్నగా, కండరాల ఆకృతి స్పష్టంగా కనిపించే శరీరాన్ని కోరుకుంటే, మరికొందరు కండరాల బలం, ఓర్పు, కదలికల సామర్థ్యాన్ని పెంచుకోవాలని భావిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ అవసరాల మధ్య చాలామంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. బరువు పెరగడం, ఆరోగ్య సమస్యలు ఎదురవడంతో వ్యాయామంపై దృష్టి పెట్టేవారూ ఉన్నారు. అయితే ఆరోగ్యంపై శ్రద్ధ అనేది సమస్య వచ్చిన తర్వాత మాత్రమే మొదలుకాకూడదు. క్రమం తప్పని వ్యాయామం, సమతుల ఆహారం, తగిన విశ్రాంతి ద్వారా ముందుగానే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

పెద్ద కండరాలు మాత్రమే కాదు..

ఫిట్‌నెస్ అంటే పెద్ద కండరాలు మాత్రమే కాదని నిపుణులు వివరిస్తున్నారు. వేగంగా పరుగెత్తడం, బరువులు ఎత్తడం, శరీరాన్ని చురుగ్గా కదిలించడం, రోజువారీ పనులను అలసట లేకుండా చేయగలగడం కూడా ముఖ్యమే. స్క్వాట్స్, లంజెస్, బరువులు మోయడం, నెట్టడం, లాగడం వంటి వ్యాయామాలు కండరాల బలంతోపాటు సమన్వయం, కదలికల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. వైద్యుల అభిప్రాయం ప్రకారం ఆరోగ్యకరమైన బరువుతో పాటు శరీరంలో కండర ద్రవ్యరాశిని కాపాడుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్యానికి అవసరం. 70 ఏళ్ల వయసులోనూ కుర్చీలో నుంచి సులభంగా లేవడం, మెట్లు ఎక్కుతూ సరుకులు మోయడం వంటి పనులు చేయగలగడమే నిజమైన శారీరక సామర్థ్యానికి నిదర్శనం. కండరాలను బలపరిచే వ్యాయామాలు టైప్-2 మధుమేహం సహా కొన్ని ఆరోగ్య సమస్యల ముప్పును తగ్గిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.



రూపంతో అంచనా వద్దు..

పురుషులు తమ ఫిట్‌నెస్‌ను కేవలం అద్దంలో కనిపించే రూపంతో అంచనా వేయకూడదు. కండరాల బలం, గుండె ఆరోగ్యం, శరీర ఓర్పు, చురుకుదనం వంటి అంశాలకూ ప్రాధాన్యం ఇవ్వాలి. వ్యాయామంతో పాటు తగిన నిద్ర, సమతుల ఆహారం, ఒత్తిడి నియంత్రణ, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు కూడా అవసరం. ఉద్యోగం, కుటుంబ బాధ్యతల కారణంగా వ్యక్తిగత ఆరోగ్యాన్ని పక్కన పెట్టకూడదు. శరీరం సన్నగా ఉన్నా, కండలు తిరిగినా, అథ్లెట్‌లా ఉన్నా లక్ష్యం మాత్రం ఆరోగ్యంగా, బలంగా, చురుగ్గా జీవించడమే కావాలని నిపుణులు సూచిస్తున్నారు.

వాయు కాలుష్యంతో కళ్లపై తీవ్ర ప్రభావం.. జాగ్రత్తలు పాటించకపోతే సమస్యలే..

వెబ్ డెస్క్, బతుకమ్మ:వాయు కాలుష్యం పెరుగుతున్న కొద్దీ దాని ప్రభావం మన శ్వాసకోశ వ్యవస్థ, గుండె ఆరోగ్యంపైనే కాకుండా కళ్లపైనా తీవ్రంగా పడుతోంది. ముఖ్యంగా కాలుష్య స్థాయిలు అధికంగా ఉన్న సమయంలో కళ్లలో మంట, దురద, ఎర్రబడడం, నీరు కారడం, నిరంతరం పొడిబారడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. చాలామంది వీటిని చిన్నపాటి ఇబ్బందులుగా భావించి పట్టించుకోరు. అయితే చర్మంలాగే కళ్లు కూడా నేరుగా బయటి వాతావరణానికి బహిర్గతమవుతుంటాయి. గాలిలోని దుమ్ము, కాలుష్య కణాలు, ఇతర హానికర పదార్థాలు నేరుగా కళ్ల ఉపరితలాన్ని తాకడం వల్ల అవి త్వరగా ప్రభావితమవుతాయి.

గాలిలోని సూక్ష్మ ధూళి కణాలతో ప్రభావం..

పీఎం 2.5, పీఎం 10 వంటి సూక్ష్మ ధూళి కణాలు, భూమికి దగ్గరగా ఉండే ఓజోన్, నైట్రోజన్ డయాక్సైడ్, ఇతర కాలుష్య కారకాలు కళ్లపై ప్రభావం చూపుతాయి. కళ్లను తేమగా ఉంచుతూ, బయటి నుంచి వచ్చే హానికర పదార్థాల నుంచి రక్షించే కన్నీటి పొరను ఇవి దెబ్బతీస్తాయి. దీనివల్ల కళ్లు పొడిబారడం, మంట, ఎర్రబడడం, దురద, అసౌకర్యం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇప్పటికే పొడి కళ్ల సమస్య లేదా అలర్జీ ఉన్నవారిలో ఈ లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. కాలుష్యం వల్ల కళ్ల ఉపరితలంలోని రక్తనాళాలు స్పష్టంగా కనిపించడం, ఏదో గుచ్చినట్లుగా అనిపించడం, విపరీతంగా నీరు కారడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. కాంటాక్ట్ లెన్సులు వాడేవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు ఎక్కువసేపు లెన్సులు ధరించడం వల్ల పొడిబారడం, చికాకు పెరిగే అవకాశం ఉంటుంది. వీలైనప్పుడు లెన్సులకు బదులుగా కళ్లద్దాలు ఉపయోగించడం మంచిది.

జాగ్రత్తలు పాటించాలి..

కాలుష్యం ఎక్కువగా ఉన్న సమయంలో కళ్లను రక్షించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలి. కళ్ల వైద్యుల సూచన మేరకు తేమను అందించే కంటి చుక్కలను ఉపయోగించడం వల్ల పొడిబారడం, మంట తగ్గుతాయి. బయటకు వెళ్లేటప్పుడు సన్‌గ్లాసెస్ ధరించడం వల్ల దుమ్ము, గాలి, కాలుష్య కణాలు నేరుగా కళ్లను తాకకుండా కొంత రక్షణ లభిస్తుంది.